



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఏప్రిల్ 20, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## "రైతు భరోసా రెండో విడత నేడు విడుదల"

- రాష్ట్రవ్యాప్తంగా రూ.5,563 కోట్లు విడుదలకు సిద్ధం
- రైతుల సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి బటన్ నొక్కనున్నారు
- ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చెల్లింపులు కొనసాగింపు
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి
- రైతు సంక్షేమానికి భారీ ఖర్చు చేస్తున్న రాష్ట్రం: తుమ్మల



## అబద్ధాలతో రేవంత్ అధికారంలోకి ::: బండి సంజయ్

- మహిళల హామీలపై సీఎం మాట తప్పారని ఆరోపణలు
- మహిళా బిల్లును అడ్డుకోవడంలో కీలక పాత్ర అన్న వ్యాఖ్యలు
- దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ విమర్శలు
- కేసీఆర్ తరహాలోనే పాలన సాగుతోందని ఆరోపణ
- బీజేపీ బిల్లును విపక్షాలు అడ్డుకున్నాయన్న కేంద్ర మంత్రి



## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'.. దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

- అరెస్టయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు
- 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన 16 ప్రత్యేక బృందాలు
- మ్యూల్ ఖాతాలు తెరవడంలో అధికారుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ
- ఫిబ్రవరిలో జరిగిన ఆపరేషన్ ఆక్టోపస్-1కు ఇది కొనసాగింపు

# ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

### కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించాలని విజ్ఞప్తి

### మంత్రిగా అజారుద్దీన్‌కు సమీపిస్తున్న ఆరు నెలల గడువు

### నేడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుండటంతో పెరిగిన ఉత్కంఠ



హైదరాబాద్ : తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారం మరోసారి వేడెక్కింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదం డరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను వెం టనే ఆమోదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. ఈ నియామకంపై ప్రభుత్వం ఇంత పట్టుదలగా ఉండటానికి ప్రధాన కారణం అజారుద్దీన్ మంత్రి పదవి. గత ఏడాది అక్టోబర్ 31న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన,

(మిగతా 2వ పేజీలో)

**మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవికి గడువు ఏప్రిల్ 30తో ముగియనుండటంతో ఈ అంశం అత్యంత కీలకంగా మారింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన ఆ తేదీకి ముందు చట్టసభ సభ్యుడిగా మారాలి.ఈ ఫైల్ ప్రస్తుతం న్యాయపరమైన కారణాలతో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఇదే విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుండటంతో ఉత్కంఠ మరింత పెరిగింది.**



## గోదావరి జలాలపై రేవంత్ ఏపీతో కుమ్మక్కయ్యారు: హరీశ్

- ఢిల్లీ పర్యటనలపై 'టిఫిన్ రాజకీయం' అంటూ ఎద్దేవా
- రుణమాఫీపై తుమ్మలకు ఓపెన్ ఛాలెంజ్
- రైతు సమస్యలపై ప్రభుత్వంపై విమర్శలు
- బీఆర్ఎస్ సమ్మేళనంలో ఘాటైన వ్యాఖ్యలు

ఖమ్మం/గుర్రంపోడు: రాష్ట్రంలో ప్రాజెక్టుల అంశం రాజకీయంగా మళ్లీ చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, గోదావరి నీటి వినియోగంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. నల్లమల సాగర్ పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు నీటిని మళ్లించే

(మిగతా 2వ పేజీలో)




## హైదరాబాదులో వడగళ్ల వాన బీభత్సం

- హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన
- గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- హైదరాబాద్ నగరానికి రాత్రి 7 గంటల వరకు వర్ష సూచన
- మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

(మిగతా 2వ పేజీలో)



## హర్మూజ్ జలసంధిలో హైటెన్షన్.. అమెరికా యుద్ధ నౌకలపై ఇరాన్ డ్రోన్ల దాడి

- ఇరాన్ వాణిజ్య నౌకను స్వాధీనం చేసుకున్న అమెరికా
- ప్రతీకారంగా అమెరికా యుద్ధ నౌకలపై ఇరాన్ డ్రోన్ల దాడి
- భగ్నమైన కాల్పుల విరమణ ఒప్పందం.. చర్చలకు ఇరాన్ నిరాకరణ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ వాణిజ్య నౌకను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడంతో, ప్రతీకారంగా ఆ దేశ యుద్ధ నౌకలపై

(మిగతా 2వ పేజీలో)

## మహిళల పేరుతో రాజకీయ పోరు

- బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి ద్రోహం: కాంగ్రెస్, డీఎంకే
- బీజేపీదే మహిళా సాధికారతకు నిబద్ధత: అమిత్ షా
- డీఎంకేపై కుటుంబ రాజకీయాల ఆరోపణలు
- ఎన్డీఏతోనే శాంతి, అభివృద్ధి సాధ్యం
- తమిళనాడులో బీజేపీకి పెరుగుతున్న మద్దతు





## తమిళనాడులో ఘోర విషాదం... బాణసంచా పరిశ్రమలో పేలుడు, 18మంది మృతి

- తమిళనాడు విరుధునగర్‌లో భారీ పేలుడు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన
- దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం స్టాలిన్
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం

## తెలంగాణ ప్రభుత్వం 2026 ఏప్రిల్ లో సమగ్ర కులగణన సర్వేలో సగరులు కనపడలేదా.!

### నివేదిక లో సగర జనాభా 1లక్ష 24 వేల జనాభా ప్రకటనతో సగరులో ఆగ్రహం.!

### సగర (ఉప్పరి) జనాభా రి సర్వేకు పోరాడుతాం -- సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం 2026 ఏప్రిల్ లో సమగ్ర కులగణన సర్వే నివేదికను విడుదల చేసిన దాంట్లో సగరుల (ఉప్పరి) జనాభా1 లక్ష 24 వేల జనాభా సర్వే నివేదికను విడుదల చేసింది ఈ విషయాన్ని తప్పు పట్టిన సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్, ప్రభుత్వం చేసిన కులగణన సర్వేలో సగరులు మీకు కనపడలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వే తప్పుడు లెక్కల ప్రకారం భవిష్యత్తులో ఈ గవర్నమెంట్ కానీ, వచ్చే గవర్నమెంట్ కానీ ఈ లెక్కల్ని ప్రామాణికం చేసుకుంటే మా కులం ఇబ్బందుల్లో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, మా పిల్లల విద్యలో, అనేక సంక్షేమ పథకాల్లో మేము నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వ సర్వే పొరపాటును సరి చేసుకోవాలని సగర జనాభా రీ సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వంపై పోరాడడానికి తెలంగాణ సగర సంఘం, సగరులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు



### వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి స్టీల్ సామగ్రి విరాళం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 19జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు ఇటిక్యాల వాస్తవ్యులు, కీర్తిశేషులు చౌడారపు భూమయ్య--కిష్టూబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు. దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు , 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1 బీరువాను సమర్పించారు. ఈ సందర్భంగా చౌడారపు రాజు--గంగాభవాని, చౌడారపు శ్రీధర్--అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్--శ్వేత, చౌడారపు కిరణ్--పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### ప్రాణం తీసిన అతివేగం: బెంజ్ కారు ఢీకొని ఒకరి మృతి...

**కేబుల్ బ్రిడ్జిపై తెల్లవారుజామున ఘటన...**

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

**కారు వదిలి పరారైన డ్రైవర్....**



మాదాపూర్ వార్త మిర్రర్ : ?మాదాపూర్ లోని కేబుల్ బ్రిడ్జిపై మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన బెంజ్ కారు ఢీకొట్టి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఘట్కేసర్ పరిధిలో నివాసం ఉండే గోస శ్యామ్ రాజ్ ఆదివారం తెల్లవారుజామున 3:15 కేబుల్ బ్రిడ్జిపై ఆగి ఉండగా, అతి వేగంగా వచ్చిన బెంజ్ కారు అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్యామ్ రాజ్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం వెంటనే మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సాయంత్రం నాలుగు గంటలకు అతడు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ బెంజ్ కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. కారును ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ వెల్లడించారు.

### మట్టితో కూడిన వాల్ ఫ్లైఓవర్ కు వ్యతిరేకంగా ఆందోళనలు....

**ఎలివేటెడ్ కారిడర్‌కే ప్రజల డిమాండ్....**

**జాతీయ రహదారిపై చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 19

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలకు అనుకూలంగా ఉండే ఎలివేటెడ్ కారిడర్ నిర్మించాలని మిత్రపక్షాల ఆధ్వర్యంలో, సిపిఎం నేతృత్వంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్టి ఆధారంగా నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి వల్ల చౌటుప్పల్ పట్టణం రెండు భాగాలుగా విభజించబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రోజువారీగా వేలాది మంది ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక వ్యాపారాలపై కూడా ఈ నిర్మాణం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మట్టి బ్రిడ్జి కారణంగా దుకాణాలకు వచ్చే కస్టమర్ల సంఖ్య తగ్గిపోవడం, సరుకు రవాణా కష్టతరం కావడం వంటి సమస్యలు తలెత్తి, చిన్న వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం,రోడ్డు మునిగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరించారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పిల్లర్ ఆధారిత ఎలివేటెడ్ కారిడర్ మాత్రమే శాశ్వత పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికే జాతీయ రహదారి అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపిన ఆయన, అవసరమైతే మళ్లీ ఫీల్డ్ సర్వే నిర్వహించి, స్థానిక పరిస్థితులను వివరంగా చూపిస్తామని అన్నారు. అప్పటివరకు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,చౌటుప్పల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్,ఉదరి యాదయ్య,రాజరత్నం, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్ గౌడ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కయ్యుమ్ పాషా, బండారు నర్సింహ,జిల్లా నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి,దయాకరీ చారి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,అత్తర్ పాషా,చేవగొని మహేష్ గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్,యువ నాయకులు మున్నా, ముషీర్,స్వామి,మునుకుంట్ల సత్యనారాయణ,ఢిల్లీ శంకర్ రెడ్డి, ఊదరి రాకేష, యువజన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు కిరాణం అసోసియేషన్ వ్యాపారస్తులు, క్లాత్ అసోసియేషన్ వ్యాపారస్తులు పాల్గొన్నారు...

## హిందూ ధర్మాన్ని కాపాడుకుంటూ మన ఐక్యతను పెంపొందించుకోవాలి - శ్రీ శ్రీ శంకరానంద స్వామి

**- హిందువుల సంఘటితమే దేశాన్ని కాపాడుకోగలరు- కాచం సత్యనారాయణ**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సమస్తాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్ హాల్ లో సంస్థాన్ నారాయణపురం హిందూ సమ్మేళనం ఉప మండల కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శంకరానంద స్వామి గారు మాట్లాడుతూ ప్రతి హిందువు హిందూ ధర్మాన్ని కాపాడుకుంటూ హిందూ ఐక్యతను పెంపొందించాలని అలాగే హిందువులందరూ హిందూమతం పైన జరిగే వ్యతిరేకతను తిప్పికొట్టాలని దానిపైన అత్యంత ఖచ్చితత్వంతో ముందుకెళ్తూ సర్వజన సుఖాయ హితాయ ప్రకారం ముందుకెళ్లాలని కోరారు, అలాగే ముఖ్య వక్త కాచం సత్యనారాయణ మాట్లాడుతూ హిందువులు మాత్రమే హిందూ దేశాన్ని కాపాడుకోగలుగుతారని ఈ విషయంలో అందరం సంఘటితంగా పనిచేయాలని కోరారు, మహిళా వక్త కౌముది మాట్లాడుతూ కుటుంబ పరంగా ధర్మాన్ని, హిందూ సాంస్కృతిక సాంప్రదాయాలను మరో యుగానికి అందించే బాధ్యతను తీసుకోవాలని కోరారు, కమిటీ అధ్యక్షులు కట్ల భాస్కరాచారి మాట్లాడుతూ హిందూ సంఘటనే మనకు ముఖ్యమని హిందువులు నిరంతరం ఐక్యతతో ముందుకెళ్లాలని అదే దేశానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని కోరారు.. ఈ సందర్భంగా ఆర్గానిక్ అంటలు స్టీలు ప్లేట్లలో స్టీలు గ్లాసులతో భోజనం వ్యవస్థ ఏర్పాటు చేసిన ప్రచార కమిటీని, నిర్వాహక హిందూ సమ్మేళన యువత బృందాన్ని పెద్దలు అభినందించడం జరిగింది, ఈ హిందూ సమ్మేళనం ను గ్రామ యువత, గ్రామ ప్రజలు గ్రామ మహిళలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## సాహెబ్ నగర్ వెంకటేశ్వర కాలనీలో లో మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభోత్సవం

**అన్నదానం కన్నా గొప్పది మండు వేసవిలో జలదానం -**

**దక్షిణ భారత గోరక్షక్ ప్రముఖ్ టి. యాదగిరిరావు**

**సామాజిక బాధ్యతగా సాహెబ్ నగర్ డివిజన్ ఇంజాపూర్ రహదారిలో బాటసారుల, వాహనచోదకుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు**

**జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్.**



ఎల్బీనగర్ 19 ఏప్రిల్ : వాడిపారేసే ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా, మినరల్ వాటర్ మాత్రమే కాకుండా మజ్జిగ కూడా ఉచిత పంపిణీకి మా వెంకటేశ్వర కాలనీని వేదికగా ఎంచుకున్నందుకు నిర్వాహకులకు కాలనీ తరపున నా వంతు సహకారం కూడా అందిస్తానని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాటి రాంబాబు గౌడ్ పేర్కొన్నారు. బంకుల్లో పెట్రోల్ కొన్నట్లుగా ట్యాంకుల్లో వాటర్ కొనాల్సి రావడం వలన బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు ఖర్చు కాకూడదనే ఆలోచనతో ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం అని డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. ఎల్.నినో ప్రభావంతో మునుపెన్నడూ లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతూండటం వలన కొద్ది దూరం ప్రయాణానికి కూడా వేసవి తాపం ఆటంకం కాకూడదనే ఆలోచనతో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సాహెబ్ నగర్ ఇంజాపూర్ రహదారిలో శ్రీ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలని గణేష్ మండపం వద్ద పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.శ్రీరామ సేన, జాగృతి అభ్యుదయ సంఘం, సంతోషి మాతా టెంపుల్, విప్రసేవా సమితి, శ్రీ వెంకటేశ్వర కాలని, రాజా పాల డైరి సంయుక్త ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు 2 నెలల పాటు ఈ చలివేంద్రం కొనసాగించాలనే ఆలోచనతో మొదలు పెట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు హాజరయ్యారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు తదితర సంబరాలను తక్కువ ఖర్చుతో జరుపుకోవాలనే వారు కనీసం ఒక్కరోజు మజ్జిగ పంపిణీకి విరాళం ఇవ్వొచ్చునని వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో పై వక్తలతో పాటు గోపాల్ దాస్ రాము, గాయత్రి నగర్ అధ్యక్షురాలు రాధా విష్ణు మోహన్, నాగిరెడ్డి కాలని అధ్యక్షులు జి.వెంటేష్ గౌడ్, శివ శంకర్, జాగృతి ప్రతినిధులు యాదా రామలింగేశ్వరరావు, శ్రీరాములు గౌడ్, శరత్ నలమార, సత్యనారాయణ, కోటేశ్వర్రావు, కాశెట్టి ప్రకాష్ శెట్టి, భాస్కర్, శ్రీధర్ శర్మ, వెంకటేశ్వర కాలనీ ప్రతినిధులు రాజు గౌడ్, బొమ్మరాజు శ్రీనివాస్, జైపాల్, లక్ష్మయ్య, రమేష్, గాయత్రి నగర్ ప్రతినిధులు శ్రావణి సమీర్, నీనా భవాని, మీనాక్షి, నాగిరెడ్డి కాలని ప్రతినిధులు పద్మావతి, సి.హెచ్. వెంకటేష్, కె.వి.రమణయ్య, వాసవి, జయరాం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకబట్టి దళారికి అండగా ప్రభుత్వ ఉద్యోగులు

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తారా....**

**దళారి వ్యవస్థకు కొమ్ముకాస్తారా...**

**దళారి వ్యవస్థ రక్షణ కవచంల ప్రభుత్వ ఉద్యోగులు**

**కంచె చేను మేసేలా అధికారుల పనితీరు**

**ప్రభుత్వం నుండి జీతం తీసుకున్న పని చేయలేని అసమర్ధత ఉద్యోగులు**

**సంబంధిత శాఖలలో చలనం లేని ఉన్నతాధికారులు**

**మండల స్థాయి అధికారుల కార్యాలయాలకే పరిమితం**

**ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోలేని ప్రభుత్వ ఉద్యోగులు**







చందంపేట ఏప్రిల్ 19 వార్తా మిర్రర్ ::::::

ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే అక్రమ దళారులకు రాజకీయ నాయకులకు తొత్తులుగా మారుతూ దళారు వ్యవస్థ పంచన చేరుతూ వారి మోచేతి నీళ్లు తాగుతూ ప్రభుత్వం కోసం పనిచేయాల్సిన అధికారులే ప్రజల యోగక్షేమాలను కాపాడాల్సిన అధికారులే లంచాల బాటలో పరిగెడుతూ చేయాల్సిన విధులను గాలికి వదిలేస్తూ నిధుల వేటలో నిత్యం శోధిస్తున్న మండల ప్రభుత్వ అధికారులు, వారి ఉన్నతాధికారులు...

### దళారు వ్యవస్థకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో గత వారం పది రోజులుగా అక్రమ ఇటుక బట్టి పై వస్తున్న కథనాలకు స్పందించని ప్రభుత్వ అధికారులు .. వీరికి విధులను నిర్వర్తించే బాధ్యత ఉన్నప్పటికీ వాటిని వారి స్వార్ధ ప్రయోజనాల కోసం వారి మామూలుగా కక్కుర్తి కోసం తప్ప ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఉద్దేశం లేని అసమర్ధత ప్రభుత్వ ఉద్యోగులు.. వాస్తవానికి అబద్ధానికి మధ్యలో ఊగిసలాడుతూ ప్రభుత్వం ప్రజల చేత వసూలు చేయబడిన పన్నుతో జీతాలు తీసుకుంటున్న వారికి బాధ్యత లేని ఉద్యోగులు అక్రమ దళారులు ఇచ్చే లంచాలకు మాత్రం రుచిమరిగి వారి ఉద్యోగ బాధ్యతలను గాలికి వదిలేసిన వైనం.. పోలేపల్లి గ్రామపంచాయతీలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి ఎటువంటి ప్రభుత్వ నియమ నిబంధనలు లేకుండా ప్రభుత్వపరమైన అనుమతులు పొందకుండా ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులను తన చెప్పు చేతల్లో పెట్టుకున్న ఆ దళారి. గత ఆరు నెలలుగా ఎటువంటి అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా ఎటువంటి నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రభుత్వ అధికారులే ఆ దళారీ వ్యవస్థకు రక్షణ కవచంలా నిలబడడం గమనార్హం. కంచే చేను మేసినట్లుగా గత ఆరు నెలలుగా అక్కడే పాతికపోయి అక్రమంగా ఆ దళారి అధికారులను వారి ఉన్నతాధికారులను తన గుప్పిట్లో ఉంచుకొని అక్కడ ఇటుక బట్టీని యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు.




### అసమర్ధత ప్రభుత్వ ఉద్యోగులు

పోలేపల్లి గ్రామ సమీపంలో ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు ఎటువంటి భద్రతా ప్రమాణాలు లేవు. అంతా మా ఇష్టం మనల్ని ఎవరు రా ఆపేదనే తీరుగా అడ్డు అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ ఇటుక బట్టి వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా నడుస్తుంది. నిబంధనలు విరుద్ధంగా బట్టి ల నిర్వహణ గ్రామపంచాయతీకి కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా ఇటుకబట్టి నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల్లో ఎటువంటి చలనం కనిపించడం లేదు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న బట్టి లపై దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారిచ్చే మామూళ్లకు దాసోహం అవుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఈ వ్యాపారం జోరుగా సాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారా అని ప్రజా సంఘాల వారు మండిపడుతున్నారు.మండల కేంద్రంలో డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా లేక ప్రభుత్వ కార్యాలయాలు చుట్టం చూపు లాగా వచ్చి వెళ్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.. కనీసం ప్రభుత్వం నుండి తీసుకునే జీవితాన్ని కూడా న్యాయం చేయలేని అసమర్ధత ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం ఇంకా పని చేస్తారన్న నమ్మకాన్ని వమ్ము చేస్తారా....!!!

**లేక దళారి వ్యవస్థకు కొమ్ముకాస్తారా....!!!**

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా :ఎమ్మెల్యే బండారి

### ఉప్పల్ ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ






కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 19 : జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చునని సూచించారు. ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్(ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర –2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్, క్లబ్ ప్రధాన సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తానున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకారపు అరుణ్ పటేల్, నెర్ధం భాస్కర్‌గౌడ్, కోల రవికుమార్‌గౌడ్, ఎండి. రఫిక్, కంది శ్రవణ్ కుమార్, జలీల్‌పాషా, గుడి మధుసూదన్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, పిట్టల నరేష్, తెలంగాణ సంపత్, నాగరాజు, చల్ల వీరారెడ్డి, మార్నేని ఫణీంద్ర, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, పూజల ప్రభాకర్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు,సకినాల ప్రసాద్, మేకల దయాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా, సంయుక్త కార్యదర్శి వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు ఆనంద నరసింహారెడ్డి, పంబిళ్ల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఓంకార్ సంతోష్, పయ్యావుల సంతోష్, లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బెల్లి లలిత కుమారుడు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశం

### రాజకీయాలకు అతీతంగా విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేయాలని తీర్మానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్టాపన సన్నాహక సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఎస్. వి హోటల్ లో జరిగింది. బెల్లి లలితక్క కుమారుడు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు,లలితక్క అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బెల్లి లలితక్క అమరురాలై ఏళ్లుగడుస్తున్నా.. తెలంగాణ సాధించుకున్నా తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన బెల్లి లలితక్క విగ్రహాన్ని నెలకొల్పుకోలేక పోవటం పట్ల విషాదం, విస్మయం వ్యక్తం చేశారు.బెల్లి లలితక్క త్యాగనిరతిని, పోరాట పటిమను ఎత్తిపట్టి ఆమె ఆశయాల సాధన కోసం కృషి చేయాలని అందరూ చేయి చేయి కలిపారు. ఆ క్రమంలోనే రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం కృషి చేయాలని తీర్మానించారు.విగ్రహ ఏర్పాటుకోసం గాను విగ్రహ ఎంపిక కమిటీ, విగ్రహ ఏర్పాటు స్థల ఎంపిక కమిటీ, వనరుల కమిటీ ఏర్పాటయ్యాయి. ప్రధానం..విగ్రహ సన్నాహక కమిటీ సమన్వయ కర్తలుగా బెల్లి లలితక్క కుమారుడు సూర్యప్రకాష్, జన్ని వెన్నెలవ్యవహరించనున్నారు. అలాగే... బెల్లి లలితక్క జీవిత, పోరాట చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఓ పుస్తకాన్ని కూడా తీసుకురావాలని నిర్ణయించారు. పుస్తకం కోసం రచనలు, బెల్లి లలితక్కతో ఉన్న జ్ఞాపకాలు, అనుభవాలను ప్రతి ఒక్కరూ రాసి పంపాలని కోరారు. బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రముఖుల్లో.. భట్టు రామచంద్రయ్య,సామ మల్లారెడ్డి,తంగెళ్లపల్లి రవికుమార్, పూస శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్ నేత, శ్రీనివాసా చార్యులు, దయ్యాల రామనర్సయ్య, ఏశాల అశోక్, పుట్ట వీరేష్ యాదవ్, ఎల్లముల జంగయ్య,పాశపాక మహేశ్, ఆరుముళ్ల రమేష్,శ్రీరాం మురళికృష్ణ,చిలుకల రమేష్,ఊదరి సతీష్, ఏషాల అశోక్, నక్కల చిరంజీవి యాదవ్, కైరం కొండ వెంకటేష్, భూక్యా సంతోష్ నాయక్, పాక జహంగీర్, ర్యాకల రమేష్, రాసాల బాలస్వామి, రాసాల దయాకర్, రాసాల నర్సింహా, జింకల శ్రీనివాస్ యాదవ్,మేకల బాలు, శ్రీరామ్ శరత్, ఎండి బాబు, రామ్ రాజ్, భరత్, ముక్కర్ల వెంకటేష్,శ్రీనివాస్, మహేష్, రఫియొద్దీన్, మేకల ఆంజనేయులు, శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. బెల్లి లలితక్క జీవిత చరిత్ర పుస్తకం కోసం బెల్లి లలితక్క తో పరిచయం ఉన్నవారు, ఆమెతో వారికున్న అనుభవాలు, జ్ఞాపకాల రచనలను, లేదా ఆమె పోరాట చరిత్రను రాసి లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్ (9640923312), శ్రీనివాసా చార్య (9705755713) వాట్సాప్ నెంబర్లకు పంపాలని తెలియజేశారు.




## ఓయూ ఈఎంఆర్‌సీకి ప్రతిష్టాత్మక పురస్కారం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19 :

డిజిటల్ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్‌సీ)కు ప్రతిష్టాత్మక ప్రజా సంబంధాల సంఘం పురస్కారం లభించింది. ప్రజా సంబంధాల సంఘం హైదరాబాద్ శాఖ నిర్వహించిన నాలుగో సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంక (ఐఏఎస్), విశ్రాంత ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ప్రజా సంబంధాల సంఘం ప్రతినిధుల చేతుల మీదుగా ఈఎంఆర్‌సీ డైరెక్టర్ పి. రఘుపతి పురస్కారాన్ని అందుకున్నారు. డిజిటల్ విద్యా విభాగంలో ఈఎంఆర్‌సీ చూపుతున్న అద్భుత పనితీరును నిర్వాహకులు ప్రశంసించారు. మల్టీమీడియా విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఈ పురస్కారం సాధించడంపై ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఈఎంఆర్‌సీ సిబ్బందిని అభినందించారు. రానున్న కాలంలో డిజిటల్ విద్య మరింత విస్తరిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులు, అధ్యాపకులను సిద్ధం చేసేందుకు ఈఎంఆర్‌సీ మరిన్ని విస్తృత శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అలాగే ఈఎంఆర్‌సీ రూపొందిస్తున్న డిజిటల్ పాఠాలకు విశేష స్పందన లభిస్తోందని, స్వయం విద్యా వేదికలో ఓయూ కోర్సులకు విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు.ఈఎంఆర్‌సీ పనితీరుపై ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్యలు సంతోషం వ్యక్తం చేశారు.

# హెచ్ బి కాలనీలో ఘనంగా బసవేశ్వరుని 893 జయంతి

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 19 :

సంఘసంస్కర్త బసవేశ్వరుని 893 జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. కాప్రా వీరశైవ సేవా సమాజం సంఘం వారి ఆధ్వర్యంలో బసవేశ్వరుని 893వ జయంతి వేడుకలను మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ లో జన్మించిన బసవేశ్వర స్వామి గొప్ప సంఘ సంస్కర్త అని, కుల మత వర్గ వివక్షత ఉండకూడదని ఎన్నో పోరాటాలు చేసిన ఆ ఆదర్శపురుషుని జయంతి జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సమాజంలో అహింస సిద్ధాంతం ద్వారా సమాజానికి మంచిమార్గాన్ని ఎన్నుకొని జీవించేలా తాను బోధనలు చేశాడని గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల వారిలో నిమ్నజాతి ప్రజలు ఉన్నతంగా జీవించేవిధంగా బసవేశ్వరుడు బరోసా కల్పించాడన్నారు. పనిలో దైవం ఉంటుందని పనిచేస్తే పేదరికం పోతుందని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి అని బసవేశ్వరుని కొనియాడారు. అంటరానితనం మహాపాపమని చెప్పి

అంటరానివారుగా పరిగణింపబడుతున్న వర్గీయుల ఇళ్లకెళ్లి వారితో కలిసి సహపంక్తి భోజనం చేసారని, బ్రాహ్మణ కన్యను హరిజన యువకునికి ఇప్పించి పెళ్లి జరిపించి అంటరానితనం అనే అంటువ్యాధి నిర్మూలనకై విశేష కృషి సల్పిన ఘనత బసవేశ్వరునికే దక్కిందని, కుల బేధం లేకుండా ప్రతి ఒక్కరి చేతిలో చిన్న శివలింగాన్ని పెట్టి భక్తి శ్రద్ధలతో లింగార్చన చేసుకోమన్నాడని కొనియాడారు. ఎంత మాలిన్య హృదయమైనా పరమేశ్వర తత్త్వం పరిఢవిల్లితే సర్వం ఈశ్వరం అనే సత్యం కనపడుతుందని చాటి చెప్పిన మహా మనీషి బసవన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరు అంజయ్య, జేరిపోతుల ప్రభుదాస్, అధ్యక్షులు జ్ఞానేశ్వర్, జనరల్ సెక్రటరీ గంగ ఈశ్వరయ్య, ముఖ్య సలహాదారు



బండే గౌడ, కుకునూరు రాజేశ్వర్, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఎంకే బద్రుద్దీన్, రాజు, పూస రమేష్, శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

## బంజారా భాష వ్యాకరణంపై పరిశోధన చేసిన తొలి బంజారా బిడ్డగా రికార్డు సృష్టించిన మేఘావత్ ప్రమీల

### ... డాక్టరేట్ అందుకున్న ప్రమీల



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఎప్రిల్ 19..బంజారా భాష వ్యాకరణంపై పరిశోధన చేసిన తొలి బంజారా బిడ్డగా మేగవత్ ప్రమీల రికార్డు సృష్టించింది. "బంజారా భాషకు తెలుగులో వర్ణనత్మక వ్యాకరణం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖలో ఆచార్య పి. వారిజారాణి మేడం పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఇందుకు గాను శనివారం ఓయూ పరీక్షల విభాగం ప్రమీలకు డాక్టరేట్ ప్రకటించింది. ఇప్పటి వరకు బంజారా సంస్కృతి సాహిత్యలపై పరిశోధనలు అనేకం వచ్చాయి. కానీ బంజారా భాషా వ్యాకరణంపై వచ్చిన తొలి పీహెచ్డీ ఇదే కావడంతో రికార్డులో నిలిచిపోనుంది. ప్రమీల నల్లగొండ జిల్లా, తిరుమలగిరి మండలం, నేతపురం ధన్సింగ్ తండాలో నిరుపేద బంజారా కుటుంబంలో మేగవత్ సోని పుల్య దంపతులకు జన్మించారు. సాధారణంగా గిరిజనులు ఆడపిల్లలకు చదువు అవసరంలేదు అనే భావనలో నాగరికతకు అమడ దూరంలో ఉంటారు. అటువంటిది కుటుంబంలో ఐదవ సంతానం అయిన ప్రమీల తెలుగులో నెట్ జెఆర్ఎఫ్ సాధించి ఓయూలో డాక్టరేట్ పట్టా పొందడం అంటే గొప్ప విశేషమనే చెప్పాలి. ఇందుకు ప్రమీల మామ డాక్టర్ నగార మోతిలాల్, అన్న మేగావత్ భాస్కర్ ల సహకారం ఎంతో ఉందని వారన్నారు. తను పుట్టిన గ్రామంలోనే ఒక వైపు కూలి పనులు చేసుకుంటూ పదవ తరగతి పూర్తి చేశారు. ఇంటర్ దామరచర్ల ట్రైబల్ వెల్ఫేర్ లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. కోఠి ఉమెన్స్ కాలేజ్ ప్రస్తుత విరానారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ లో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పీజీ పూర్తి చేశారు. 2017లో యూజీసీ నెట్ లో జెఆర్ఎఫ్ సాధించిన తొలి బంజారా మహిళగా చరిత్రలో నిలువుగా నేడు డాక్టరేట్ సాధించారు. ఇందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.



## కాసువాగు భూములపై కిచ్చెన్న భరోసా

### -- సీఎం రేవంత్ నాదర్ గుల్ రైతుల సమస్య దృష్టిలో ఉంది:

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :ప్రభుత్వ భూములను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా కాపాడుకుంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్షారెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి కాసువాగు భూముల రైతులు కె ఎల్ ఆర్ ను కలిశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... నాడు ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇచ్చిన భూములను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు పరం కానివ్వ బోమని హామీ ఇచ్చారు.613 సర్వేనంబర్ లో 370 ఎకరాలకు పైగా నాదర్ గుల్ లో సాగులో దశాబ్దాలుగా ఉన్నారు.గత పాలకులు ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వ భూముల్లో పాగా వేశారని కిచ్చెన్నగారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ భూముల విషయం తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందని తెలిపారు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కె ఎల్ ఆర్ హామీపై రైతన్నలు, కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు

### రెండు నెలలుగా డాక్టర్ లేని తార్నాక నాగార్జున నగర్ బస్తీ దవాఖాన

### .....ప్రభుత్వం స్పందించ కుంటే ఆందోళన చేస్తాం... మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19 :

సికింద్రాబాద్ నియోజకవర్గ వర్గం పరిధిలోని తార్నాక ప్రాంతం నాగార్జున నగర్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ బస్తీ దవాఖాన లో గత రెండు నెలలుగా డాక్టర్ లేక సేవలు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ప్రాథమిక వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారు.



ప్రతిరోజూ అనేక మంది రోగులు ఈ దవాఖానపై ఆధారపడుతుండగా, డాక్టర్ లేకపోవడంతో మందులు, పరీక్షలు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల ఆర్థికంగా బలహీన వర్గాలపై అదనపు భారం పడుతోంది.స్థానికుల ప్రకారం, అత్యవసర పరిస్థితుల్లో కూడా సరైన వైద్య సేవలు అందకపోవడంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతు న్నవారు ప్రత్యేకంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డాక్టర్‌ను నియమించి బస్తీ దవాఖానలో పూర్తి స్థాయి వైద్య సేవలు పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. .... డాక్టర్ ను అందుబాటులోకి తేకుంటే ధర్నా చేస్తాం... మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి. గత రెండు నెలలుగా నాగార్జున నగర్ బస్తీ దావఖానాలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదు.



## రోటరీ క్లబ్ సేవలు భేష్ : ఎమ్మెల్యే బండారి

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 19 : మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనంలో రోటరీ క్లబ్ ఆర్ఐ డిస్టిక్ 3150 ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నిర్వాహకులను ప్రశంసిస్తూ, ప్రమాదాలలో గాయపడ్డ వారికి ఈ రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సాటి మనిషి ప్రాణాలు నిలబెట్టడంలో రక్తదానం కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, జేరిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, అడిషనల్ డీసీపీ మల్కాజ్గిరి వెంకటరమణ ,వంజరి ప్రవీణ్ కరిపే, రక్త దాన శిబిరం నిర్వాహకులు ఈ. సుబ్రహ్మణ్య నాయుడు, ఎం. సీతామహ లక్ష్మి, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు,అధ్యక్షులు ఎం మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు జే రాజయ్య, ఉపాధ్యక్షురాలు జయమ్మ, ప్రధానకార్యదర్శి బి దేవరాజు, కోశాధికారి అంజయ్య గౌడ్,సంయుక్త కార్యదర్శులు బాలయ్య గౌడ్, శ్యాంసుందర్ ,కృష్ణా నగర్ కాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి వయోవృద్ధుల సంక్షేమ సంఘం (టాస్క)అధ్యక్షులు ఎం వి రామచంద్ర మూర్తి,సభ్యులు బి సాయన్న, పి కృష్ణారెడ్డి, పాండు రంగ, నర్సిమ్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో చలివేంద్రం ప్రారంభం

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 19 :

ఉత్తరాంధ్ర సేవా సమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో ఉత్తరాంధ్ర సేవా సమితి అధ్యక్షులు దండుగుల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సమితి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటికే రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని చిన్నతరహా పరిశ్రమలు యజమానులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న శాంతివనం స్మశాన వాటికలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఎంకె. బద్రోద్దీన్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ఉత్తరాంధ్ర సేవా సమితి నాయకులు ఎ. చందు, బి. లక్ష్మణ్ రావు, కె. లక్ష్మి నారాయణ, టి. యర్రంనాయుడు,



టి. ఉమాశంకర్, కె. రవిశంకర్, సి. అనిల్ కుమార్, బి. అప్పన్న, బి. శమం, పి. ధనుంజయ, రాంబాబు, బి. జగదీష్, రాము, బి. ఆనంద్ రెడ్డి, వెంకట రావు, శేషగిరి, కె. నీలకంఠం, శంకర నారాయణ, బి. ప్రసాద్, ఉమా మహేశ్వర రావు, శంకర్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి అవసరం: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19 :

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో విశ్వవిద్యాలయ వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం--2016 అమలు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడారు. వికలాంగుల హక్కుల చట్టం అమల్లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా దివ్యాంగుల జీవితాల్లో ఆశించిన మార్పులు కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే దివ్యాంగ విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో దివ్యాంగులకు నాణ్యమైన విద్యతో పాటు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. చట్టసభల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం, జైపాల్ రెడ్డి పేరుతో మిని విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లాకు ఐదు కోట్లు నిధులు కేటాయించడం, ప్రైవేట్ రంగంలో శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పించడం, షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయల రుణాన్ని పూర్తి సబ్సిడీతో మంజూరు చేయడం, ప్రభుత్వ-- ప్రైవేట్ రంగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం,



మొరిగాడి నరసింహ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మొక్క ఉపేందర్, డాక్టర్ ఎన్ అశోక్, పరిశోధక విద్యార్థి పల్స ఆంజనేయులు గౌడ్, మారవేణి చంద్రశేఖర్ యాదవ్, బుచ్చి రాములు వేణు గౌడ్, ధనమ్మ, వెంకటేష్ జగన్, వెంకట్, రాజలక్ష్మి, గోలి ప్రభాకర్, మున్నా, వంశ రాజు, రామచందర్, మరుగుజ్జు సంఘం ఉపాధ్యక్షులు సైదులు, పంది శ్రీను, ఉదయ్యి టీమ్ సభ్యులు కోమరు మల్లు, పాండు యాదవ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కాసు బాగు భూ బాధితులకు అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్గుల్ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయం చూసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసుబాగు (శివరాజ్ బహదూర్) భూముల విషయంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న పోరాటంపై ఆమె స్పందించారు. కాసుబాగు భూముల్లో రైతులతో సహా పర్యటించి అక్కడ ఎండిన పంటలను, వ్యవసాయం కోసం ఉపయోగించిన బోర్లను లోపట ఉన్న కుంటను పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలోనే నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఈ అంశం ప్రస్తావనకు రాగా, అనంతరం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ భూములను స్పష్టంగా ప్రభుత్వ భూములుగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ వివాదంపై కోర్టులు కూడా స్పష్టత ఇచ్చినట్టు ఆమె పేర్కొన్నారు. హైకోర్ట్ సింగిల్ బెంచ్, డబుల్ బెంచ్ రెండూ ఈ భూములు ప్రభుత్వానికి చెందినవేనని చెప్పినప్పటికీ, ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు కొనసాగుతుందని తెలిపారు ప్రభుత్వం చెబుతోంది... కోర్టులు చెబుతున్నాయి...

### అయితే ఇక్కడ ప్రైవేట్ వాళ్లు ఎవరు?

ఎవరికి ధైర్యం ఇచ్చారు? ఎవరి అండతో రైతులను భయపెడుతున్నారు?" అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. సుమారు 375 ఎకరాల భూమి, 600కి పైగా రైతు కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నాయని, ప్రతి కుటుంబం 1 నుంచి 3 ఎకరాల వరకు సాగు చేసుకుంటున్నాయని చెప్పారు. రైతులను వారి భూముల్లోకి వెళ్లనివ్వకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేసి అడ్డుకోవడం తీవ్ర అన్యాయమని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె మండిపడ్డారు. మంత్రులు, కలెక్టర్ కూడా ఇవి ప్రభుత్వ భూములేనని చెబుతున్నప్పటికీ, ఇప్పటికీ చర్యలు లేకపోవడం ఆశ్చర్యకరమని విమర్శించారు. ప్రభుత్వానికి ఎమ్మెల్యే డిమాండ్లు: అక్రమంగా వేసిన రేకులను వెంటనే తొలగించాలిరైతులకు తమ భూముల్లో వ్యవసాయం చేసుకునే



అవకాశం కల్పించాలితక్షణమే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలిఇంకో నెలలో వర్షాకాలం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో రైతులను అడ్డుకోవడం అంటే వారి జీవనాధారాన్ని దెబ్బతీయడమే" అని ఆమె అన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అయితే వెంటనే స్పందించాలని, రైతుల పక్షాన నిలబడాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే రైతుల కోసం వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతు బతికితేనే దేశం బతుకుతుంది... రైతు గెలిస్తేనే న్యాయం గెలుస్తుంది అని ఘాటుగా స్పందించారు. అంతేకాకుండా, కాసుబాగు భూ బాధితుల పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతూ, న్యాయపరంగా, చట్టపరంగా అన్ని విధాల సహకరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, కాసుబాగు భూ బాధితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళన ఉత్సవం..

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్‌లోని ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారము రోజు హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు మరియు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచినవి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు. ముఖ్యంగా మహిషాసుర మర్దిని నృత్యం, వందేమాతరం నృత్యం, ఓంకారరూపిణి, శ్రీరామ పట్టాభిషేకం,ఆనంద తాండవం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరమ పూజ్య శ్రీ శ్రీ శివ స్వామిజీ , హిందూ ధర్మ మహత్యాన్ని వివరించి, శాంతి మరియు ఆరోగ్యానికి యోగ ముద్రల ఆచరణతో పాటు పౌర బాధ్యతలను పాటించాలని సందేశమిచ్చారు. ఆయన సందేశం సభికులను ఆలోచింపజేసింది. విశిష్ట అతిథి రాజేశ్వరి బుద్ధిరాజు , పంచ పరివర్తన అంశాన్ని వివరిస్తూ కుటుంబ విలువలు, పౌర బాధ్యత, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించారు. అలాగే శ్రీరాముని ధర్మబోధను ప్రస్తావిస్తూ, ధర్మం కోసం యుద్ధం కొన్ని సందర్భాల్లో తప్పనిసరి అయినప్పటికీ, ప్రాణ నష్టం తగ్గించే విధంగా ఆచరణలో ఉండాలని సూచించారు. మరో విశిష్ట అతిథి రాంపల్లి మల్లికార్జున్ , హిందూ ధర్మ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. స్వామి వివేకానంద



ఆలోచనలు మరియు కార్యాచరణను గుర్తుచేస్తూ, యువత మంచి మార్గంలో నడవాలని ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సాంస్కృతిక చైతన్యం, హిందూ ఐక్యత, ధర్మ మార్గం పట్ల ప్రజల్లో మంచి స్పందన ఏర్పడింది. ఆకర్షణీయంగా అలంకరించిన వేదిక మరియు సమగ్ర ఏర్పాట్లు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. హిందూ సమ్మేళన ఉత్సవ సమితి, బాలాజీ బస్తీ, మియాపూర్ సభ్యులు వాలంటీర్లు ఎంతో కృషితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించి సేవా భావాన్ని చాటిచెప్పారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రేక్షకులు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# వర్గ, సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి నివాళి..

### యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఎం సి పి ఐ యు ఆఫీస్ తాండ్ర రామచంద్రయ్య భవన్ లో మహమ్మద్ గౌస్ కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్ర మంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు,అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్,భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారతదేశంలో వర్గ, సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే దేశంలో,రాష్ట్రంలో వర్గ,సామాజిక జమిలి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో



యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య , వనం సుధాకర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు,పి యాదగిరి,ఎస్ లక్ష్మణ్ శ్యాంసుందర్, పార్టీ సభ్యులు కే రాజు, జి శివాని, అఫ్సర్ బేగం,వి.రాధ,బి రవి, ఎం రాములు, ఎస్ రాజు, గురువయ్య, కే చొక్కాం, దప్పు రాజు, ఎం నరసింహ, తదితరులు హాజరై మహమ్మద్ గౌస్ కి ఘనంగా నివాళులు అర్పించారు.



# ప్రజా సమస్య లపై వెంటనే స్పందించిన సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ప్రశాంత్ నగర్ లో నెలకొన్న సమస్యలపై స్థానిక వాసులు శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు వెంటనే స్పందించిన గోపాల్ రెడ్డి సంబంధిత అధికారులకు తెలియపరచడమే కాకుండా మనమందరం కూడా పరిసర ప్రాంతాలని చీపురు పట్టి శుభ్రం చేద్దామని బస్తీ వాసులతో మరియు కాంగ్రెస్ నేతలందరుతో కొంత వరకు పరిసర ప్రాంతాన్ని సుబ్రపరిచారు 2రోజుల్లో జి ఎచ్ ఎం సి సిబ్బందితో కలసి పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ, ఎస్ సి సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్. కాంటెస్టెడ్ కార్పొరేటర్. నక్క బాలకృష్ణ, పన్నాల సురేష్, లక్ష్మి చారి, మైత్రియనంద్,.గుడ్ నర్సింహా జెగన్ శివాజి అసోసియేషన్, క్రాంతి కుమార్ వారితో పాటు కమిటీ సభ్యులు స్థానిక వాసులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్ పేదవాడికి ఒక వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి జలపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన రుమాల్ రమాదేవి భర్త బాబు అనారోగ్యంతో బాధపడుతూ (సీఎంఆర్ఎఫ్ )కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంజూరైన 60,000 రూపాయల చెక్కును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రుమాల్ బాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి మీకు నేను అండగా ఉంటాను భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సుభాష్, నిరంజన్, నర్సింగ్, కాట్రగడ్డ వాసు బాబు, సామ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వీ సూర్య ను పార్లమెంట్ నుండి బహిష్కరించాలి :

### టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తల్లి చంపి బిడ్డను ఇచ్చింద్రు అంటూ గతంలో బీజేపీ అగ్రనేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా వాటికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ భారత పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాష్ట్ర ఆవిర్భావాన్ని మతపరమైన అంశాల ఆధారంగా ఏర్పడిన దాయాది దేశం పాకిస్థాన్ విభజనతో ముడి పెట్టడం బిజెపి పార్టీకి తెలంగాణ పట్ల ఉన్న వ్యతిరేకతను సూచిస్తోందని. దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాష్ట్రానికి తీసుకొని రాకుండా , ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతుంటే మౌనంగా చూస్తూ ఉండడం బానిసత్వానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్ లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు , సమాజాం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ ను బలపర్చారు. క్షమాపణ చెప్పకపోతే ప్రజాస్వామ్యయుతంగా నిరసన కార్యక్రమాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ.. స్వామి వారికి పంచామృత అభిషేకం

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 19

ఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం విదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం, సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్, ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి, వడ్ల గట్ట గోపి -స్వాతి, ఎలిమెల్ల సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, రవి, అందె శ్రీనివాస్, మాధవి, నరేష్, మమత, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.